


ఆరివిష్ణు

# బానిస

**ఒక** మేడా, రెండుకారులూ, మూడు మిల్లులూ, నాలుగులారీలూ, అయిదులక్షలూ వగైరాలకి యజమాని వున్నాడు. ఆయనపేరు లక్ష్మీపతి. అంటే ఏమిటీ ? సాక్షాత్తు లక్ష్మీదేవికి మొగుడన్నమాట. లక్ష్మీదేవికి ఎంత మంది మొగుళ్ళున్నారో వాలేయండి. ఈ మొగుడుమాత్రం మహా పెద్ద మొగుడు

నానా గడ్డీ కరిచి, చాలామందిని పొట్ట నెట్టుకుని, కొన్ని వేలమంది వుసురు పోసుకుని లక్ష్మీదేవికి మొగుడయ్యేడు. వారికొక్కావలసింది లక్ష్మీదేవికటాక్షం. ఆ తల్లి చల్లగా చూడాలేగాని ఈ మొగుడు ఎంతెంత చెత్తెట్ట పనులు చేయడానికైనా సిద్ధమే.

* * *

'వారే కథలురాసే కుర్రాడూ !'

'సార్ !'

'నీ ఉపోద్ఘాతం మండిపోను. అసలు కథకానివ్వు.'

'అల్లా కోప్పడి స్తే ఎల్లాసార్ ? వరసలో చెప్పుకొస్తున్నాగా !'

'నీ కొరేయ్ సన్నాసీ ! డబ్బున్న మనిషంటె మంటగదూ ?'

'కొందరిదగ్గిర డబ్బుతోపాటు మనసుంటుంది చూడండి. వాళ్ళంటె నాకు భక్తి.'

'ఇప్పుడీకథ ఎవరిగురించి ?'

'డబ్బుండి మనసులేని జాతిగురించి అయ్యా! తమరిలా సప్రశ్నారంభిస్తే కథ నడవదు. అడగవలసిన దేమైనావుంటె ఆఖర్న అడగండి. చెప్పదలిచిందేమైనా వుంటే చెప్పుకుంటాను.

'సరే, కానివ్వు.'

* * *

లక్ష్మీపతికి లేకలేక ఒక్కగానొక్క కుమార్తె. కుమార్తెపేరు శకుంతల. ఎవరికో పుట్టిన పాపాయిని పక్షులు పెంచడంవల్ల, ఆ పాపాయికి శకుంతల అనే నామకరణం చేసేరు కణ్వ మహర్షి. లక్ష్మీపతిగారికి పుట్టిన ఈ పిల్లక్కూడా శకుంతలనే పేరుని ఖాయ పరిచేరు లక్ష్మీపతి.

లక్ష్మీపతికి పిల్లలు పుట్టరంటె పుట్టరని ఒక డాక్టరుబాబు హామీని గుండెల్లో దాచుకున్నారు లక్ష్మీపతి. చివరికొచ్చి ఈ రహస్యాన్ని తన అర్ధాంగికి సైతం చెప్పనేలేరు వారు.

ఏ తీరథాటు పుణ్యాత్ముడు దయతలిచేదోగాని లక్ష్మీపతి తండ్రై కూర్చున్నారు. 'అచ్చు మీ పోలికే సుమండీ మనపాప' అని ముచ్చట్లాడే భార్యని ఆయనెప్పుడూ శిక్షించలేదు. ఈ చాటు వ్యవహారం తనవరకూ చేరకుండ ఒక పుత్రుడ్నిగూడా ఆవిడను గ్రహిస్తే పదివేలనుకునేవారు వారు. కానీ, ఆ పదివేలూ చెల్లుబడకుండానే శకుంతలని కని భూమ్మీద పారేసిన సంవత్సరానికి ఆ మహాతల్లి కన్నుమూసేసింది.

కేవలం ఈ శకుంతల క్షేమాన్ని ఆశించే వారింక పెళ్ళాడరాదని నిర్ణయం చేసుకున్నా రావటానే సమాచారం. వారి అంతరంగికులద్వారా ప్రపంచానంతటికీ తెలిసొచ్చింది.

ఎవరికో పుట్టిన పిల్లనిచెప్పి మనసు కష్టపెట్టుకోకుండా శకుంతలని కళ్ళల్లో పెట్టుకు పెంచేరు. హోదాలోగాని సదు పాయాల్లోగాని ఆ పిల్లని అనాథగా చూడలేకపోయేవారు. మొదట్లో_ఆ పిల్ల ఎవరికుమార్తో తెలుసుకోవాలనే కుతూహలం మనిషిని తొందరచేసిందిగానీ రాను రాను ఆ తొందర చచ్చిపోయింది.

అందుచేత, వారింటో ఆ పిల్ల అల్లారుముద్దుగా పెరిగి పెద్దదై పదెనిమిదేళ్ళు తెచ్చుకుంది ఆ పిల్ల పుట్టి పెరుగుతూన్నకొద్దీ లక్ష్మీపతికి ధనార్జనా, వైభవం, సంఘంలో పరపతీ పెరుగుతూనేవున్నాయి. సెంటిమెంటనే గుడ్డినమ్మకం లక్ష్మీపతికి, చాలా హెచ్చుస్థాయిలో వుండటంవల్ల - ఈ పెరుగుతూన్న వగైరా వగైరా స్థితికంతటికీ శకుంతలే కారణమని చెప్పి - ఆ పిల్లని మరింత దగ్గిర చేసుకున్నారు.

వయసు పరంగా, తిమ్మిరికొద్దీ అలపడే ప్రేమజ్వరాలేవీ శకుంతలకి రాలేదని తెలుసుకొని సంతోషించి ఆ పిల్ల పదెనిమిదోఏటనే_స్వయంవరం ఏర్పాటుచేశారు లక్ష్మీపతి. దేశంలో వున్న కుర్రకునాభాలో ఖరీదైన జాతిని గుమ్మం దగ్గరకు రప్పించుకున్నారు. వొచ్చిన వాళ్ళని వరసలో నించోబెట్టి జాతి లక్షణాలు పరీక్షచేసి_చాలా కష్టమ్మీద_ఒక ఫస్టుక్లాసు కుర్రాడ్ని ఎన్నికచేసేరు.

ఆ కుర్రాడిపేరు భవాని.

భవాని నాగపూర్‌లో పెద్దవుద్యోగం వెలగబెడుతున్నాడు. పిల్లాడి తండ్రింకా బతికేవున్నాడు. ఆ తండ్రికి వుద్యోగం లేదుగాని_దేశ్సేవ వ్యాపారంవుంది. ఈ దేశ్సేవ వ్యాపారంలో ఆయన అధికంగానేసంపాయించేరు, సంపాయిస్తున్నారు. ఆయనకి భవానీఒక్కడే కొడుకు కావడం వల్ల. ఆయన సంపాయించిన మొత్తానికీ భవానీ ఒక్కడే వారసుడు. అతను తండ్రిగారి పేరుతో, హోదాతో, హంగుతో దర్జాగా వుద్యోగం వెలిగిస్తున్న వాడు. రేపోమాపో దేశానికే మొగుడై పోగలిగినవాడూను.

ఇంత ఆలోచించిగాని శకుంతలని భవానికిచ్చి పెళ్ళిచేసేరు కాదు లక్ష్మీపతి.

పెళ్ళిచేసి శకుంతలని భవానీతోపాటు నాగపూర్ పంపేరు.

* * *

నగరానికి దూరంగా - దాదాపు పది మైళ్ళ మట్టిరోడ్డు దాటివెడితే అక్కడో పల్లెటూరుంది. ఆ పల్లెటూర్లో లక్ష్మీపతి గారికి కొంతభూముంది. ఆ భూమిద్వారా లక్ష్మీపతి చల్లనిచూపుని నమ్ముకుని కొన్ని కుటుంబాలు బతుకుతున్నాయి.

ఆ కుటుంబాలన్నిటిలోనూ కోటయ్య కుటుంబం బాగా చితికివుంది.

కోటయ్యకి అరడజను పిల్లలు బతికివున్నారు. పెద్దవాడివయస్సు పందొమ్మిదికొచ్చి చిన్నవాడి వయసు తొమ్మిది దాటుతూంది. ఆ మధ్యలో ముగ్గురు మగపిల్లలూ ఒకేఒక్క ఆడపిల్లాను.

వాళ్ళల్లో ఎవ్వరూ చదువుకోలేదు. వాళ్ళల్లో ఎవ్వరూ ఆరోగ్యంగా లేరు. వాళ్ళల్లో ఎవ్వరూ సరిగ్గా తిని తిరిగే యోగాన్ని నోచుకోలేదు వాళ్ళంతా దేవుడి కసికి బలిపశువుల్లా బతుకుతున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం వుండనే వుందిగానీ_అది ఆ పల్లెటూర్లో విజృంభించిన వేళకే అరడజనుమందీ వెలిసి కూచున్నాక ఇంకేం ప్లానింగు? పై పెచ్చు - అప్పటికి కోటయ్య మరి లేడు. అరడజనుమంది బతుకు భారాన్ని ఇంటిదాని నెత్తిమీదుంచి భూమి మీన్నుంచి తప్పుకు వెళ్ళిపోయేడు.

Phone : 5928 Grams ; ANENCOYL

**The Andhra Engineering Co (P) LTD**

24-8-5, P. V. Raju Street RAMANAGAR

*VIJAYAWADA-3*

Distribution :

**Indian Oil Corporation LTD Petrolium Products**

Stockist :

**"RAMCO" Asbestos Cement Products**

**&**

**Transport Contractors**

బంగారమ్మ పేరుతో కావలసినంత పేరడీపాపం! కన్నతల్లీ తండ్రికి ముందాలోచనలేక ఆమెకి బంగారమ్మని పేరుపెట్టేరు. బంగారమ్మ బురదలోపుట్టి బురదలోనే పెరిగి పెద్దదై బురదలోనే స్థిరపడిపోయింది. కాలు కడుక్కునే అవసరం అడుసు తొక్కినప్పుడే వస్తుందని బంగారమ్మకి తెలుసు. అస్తమానం అడుసుతొక్కే అవస్థకింక కాలెందుక్కడుక్కోవాలనే మొండివాదం చేయదుగాని – తన దుస్థితికి కంటతడి పెట్టడం మానుకోలేదుగదా.

బంగారమ్మతోపాటు తన ఆరుగురు పిల్లలూ అడుసు తొక్కుతూనే వున్నారు.

కరణంగారింటోనూ, మునసబుగారింటోనూ, పెద నాయుడుగారింటోనూ పనిచేసి సంపాయిస్తుంది బంగారమ్మ. ఈ పనితోపాటు, పేడతో పిడకలుచేసి అమ్ముతుంది. చేలలో కోతలు కెళ్ళి కొంత తెచ్చుకుంటుంది. ఇంత చేసినా, ఆరుగురు నలుసుల్నీ ప్రయోజకుల్ని చేసేమాట అటుంచి–వాళ్ళపొట్టలు నింపే తృప్తికి నోచుకోలేదా తల్లి.

తల్లితోపాటు పిల్లలూ కష్టపడుతూనే వున్నారా–మొత్తమ్మీద వాళ్ళందరి సంపాదనా రోజుకోపూట తిండికి వస్తోంది.

చిన్నోడుపుట్టి కోటయ్యని చంపేడని అమ్మలక్కలంటారేగాని – ఈ చిన్నోడిలో మెరిసే 'రాజశ్రీ వి' వాళ్ళకేం తెలుసు? ఎవళ్ళజాతకం ఎల్లా ఏడ్చినా ఈ చిన్నోడి జాతకం చక్రం తిప్పేస్తుందని తల్లి పేగు హెచ్చరిస్తూనేవుంది.

వాడు చింతచెట్టెక్కి చిగురు కోస్తున్నప్పుడూ. వాడు దండాలయ్య చెరువులో కరణంగారి గేదెల్ని కడుగుతున్నప్పుడూ, వాడు దేవుడితోటలో పుల్లలేరు కొచ్చేందుకు వెళ్ళినప్పుడూ – ఆ తల్లి పేగు కళుక్కుమంటూనే వుంటుంది.

ఏ దొరలింటో పుట్టవలసినవాడో – వాడిఖర్మకొద్దీ ఈ గుడిసెలో పుట్టేడని బంగారమ్మ వాడి వొళ్ళురుద్ది స్నానం చేయిస్తున్నప్పుడల్లా అనుకునేది – వాడి వీపుమీద చక్రంలాగా యింతపెద్ద పుట్టుమచ్చ!

అదిగో ఆమచ్చే తండ్రిని తిన్నదంటారు కిట్టనివాళ్ళు!

* * *

శకుంతల పురిటికోసం నాగపూర్ నుంచివచ్చి దబ్బపండులాంటి పిల్లని కన్నది. ఆ పాపకి మూడునెలలు నిండే వరకూ లక్ష్మీపతి మేడలో శకుంతల


# Kandula Balaprasada Rao

Wholesale Dealer in

**_Porciline, Enamelware Glassware & Fancy Goods_**

H. O.: Market Road, GUDIVADA. Krishna Dt. Phone No. 186
Branches: Main Road, CHALLAPALLI
Mothevari Street, RAJAHMUNDRY Phone No. 815
Main Bazar, TADEPALLY GUDEM

★

## కందుల బాలప్రసాదరావు

హోల్ సేల్ డీలర్స్:

పోర్సిలిన్, ఎనామిల్ వేర్, గ్లాస్ వేర్ అండ్ ఫ్యాన్సీ సామానులు

హెడ్డాఫీసు: మార్కెట్ రోడ్, గుడివాడ ఫోన్ నెం. 186
బ్రాంచీలు: మెయిన్ రోడ్ చల్లపల్లి
మోతేవారి స్ట్రీట్, రాజమండ్రి ఫోన్ నెం. 815
మెయిన్ బజారు, తాడేపలి గూడెం

వుండవలసివచ్చింది.

పాప పుట్టినందుకు శకుంతల సంతో షించినా, ఈ కొత్త సమస్యనెలా తట్టుకోవాలో ఆలోచనలు చేస్తూనేవుంది.

క్లబ్బుల్లో మెరిసే స్నేహితుల్ని కలుసుకుని యిచ్చకాలు ముచ్చటించేప్పుడూ, వాళ్ళతోకలిసి సినీమాలకి వెళ్ళినప్పుడూ, కొన్ని సరదాలు చేసుకుంటున్నప్పుడూ ఈ పాప అడ్డంపడితే ఎల్లా?

పాపని కన్నంతమాత్రాన అస్తమానం పాపని వెంటేసుకు తిరిగే ఖర్మ నాకేవిటని చాలా సార్లు బాధపడింది శకుంతల.

నిజమే—

కన్నందుకు పాపనెత్తుకు తిరగాలనే రూలుని ప్రతితల్లీ పాటించవచ్చుగాని— ఈ మేడలో, ఈ హోదాలో పుట్టిపెరిగే శకుంతలకేం అవసరం మరి?

అందుచేత,

ఒకనాటి సాయంత్రం శకుంతల వాళ్ళ నాన్నగారితో అన్నదిగదా....

"వారెప్పుడొస్తారని రాసేరు నాన్నా"

"ఈ నెల ఇరవైఏడున రావచ్చమ్మా!"

"అంటె వారం రోజులు కదు నాన్నా?"

"అవునమ్మా!"

"అయితే ఒకపని చేయాలినాన్నా — ఇక్కడే వుళ్ళోనంటె ఎల్లాగోలా సరిపెట్టుకున్నాను. నాగపూర్‌లో — వచ్చే పోయే ఫ్రండ్సు, ఫంక్షన్లు, పిక్నిక్‌లు చాలా బిజీ అయిపోతాను నాన్నా. మరి పాపనెవరు చూస్తారుచెప్పు. అందుకని, పాపనెత్తుకు ఆడించేందు కెవరైనా పంపించాలి నాన్నా?"

"అల్లాగేనమ్మా!"

"మేము వెళ్ళేప్పుడు మాతోనే తీసుకెడతాం."

'అల్లాగే రేపే మన పల్లెవెళ్ళి ఎవరైనా ఒక చాకలాటి కుర్రాణ్ని చూడ



చిత్రకారుడు: టి. యస్. చలం బొంబె,

వలపిందిగా మన గుమాస్తాతో చెబుతాను సరేనా'

'కుర్రాడా!'

'అవునేం. అసలు సన్నదుగుతే పాప నెత్తుకోడానికి కుర్రాడే కావాలి. పాప నెత్తుకోవటంతోపాటు, ఇంట్లో

చిన్నచిన్న పనులు చేస్తాడు. కుర్రాడు గనక మనకి జీతం తక్కువ. తక్కువ జీతంతో ఎక్కువపని చేయించుకోవచ్చు నీకెందుకు నువ్వలా భూసుండు. మెరిక లాంటి కుర్రాణ్ణి మనగుమాస్తా పట్టుకొస్తాడు. సరేనా!'

* * *

'నేనంతా ఆలోచించిగాని నీదగ్గరికి రాలేదు బంగారమ్మా! ఏందుకు చెబుతున్నానో విను. కోటిగాడు పోయినంత మాత్రాన బాబుగారు చేతులు దులుపుకు కూచుంటారా? వాడిపిల్లల భవిష్యత్తు ఆలోచించవద్దూ? ఎంత బాబుగారైనా అరడజను పిల్లల్ని బాగుచేయలేరుగదా కనక....ఒక్కడ్ని....చివరోడ్ని-పేరేవిటన్నావ్ చిన్నోడుగదూ. వాడి బతుకు బాబుగారి కొదిలేయ్. అమ్మాయిగారితో బాటు వాడిని నాగపూర్ పంపేస్తారు. నాగపూర్ అంటె ఏవిటనుకున్నావ్? ఇంద్రలోకమన్నమాట. ఈ చిన్నోడు అమ్మాయిగారింటోనేవుండి ముప్పూటలా బంగారం భోంచేస్తాడు. ఇక్కడేం తింటాడు పిండాకూడు? అక్కడ, వాడు పెరిగి పెద్దవాడై అల్లుడి బాబుగారి కళ్ళల్లోపడి వెలిగిపోతాడనుకో. అల్లుడు బాబుగారి మనసు మహా గొప్పది. ఆయనగారు పేదికేదో మేలుచేయక పోడు. ఇంత అదృష్టాన్ని కాలదన్నుకోవద్దు. బాబుగారికేదో — మీకుటుంబానికి మేలుచేయాలని బుద్ధిపుట్టింది- నన్ను పంపేరు. వచ్చేను రేపుదయమే వెళ్ళాలి. బాగా ఆలోచించుకో' అన్నాడు లక్ష్మీపతి గుమస్తా రామనాథం.

అతను చెప్పవలసిందంతా చెప్పి వత్తిలో యిరుక్కుపోయిన బకాయి వసూళ్ళకి వెళ్ళిపోయాడు.

చిన్నోడు ఈ సంభాషణంతా విన్నాడు. అమ్మ పక్కకొచ్చి కూచున్నాడు. చిన్నోడివేపు ఆతల్లి ప్రేమగా చూసింది. వాడికళ్ళల్లో మెరుపులాగ వున్న 'కాంతిపి' అప్పుడు మరింత స్పష్టంగా కనుపించింది.

# అయితేయేం గాని……

చ మ రా జు

●

రంగతికింది కాని
చీర చిరిగిపోయింది

కేసు పోయింది గాని
ప్లీడరు బాగా వాగాడు

రోగి చచ్చిపోయాడే గాని
వైద్యుడు చాలా ఘటికుడు

రక్షణ గజం మంచిదే గాని
మింగలకుండ తింటున్నది

యీ మతం మంచిదే గాని
బుర్రలో బూజెక్కింది.

ప్రవక్త సర్వజ్ఞుడే గాని
కామం నేర్చుకుంటున్నాడు

గరిడీ నేర్చాడు గాని
ముసలమ్మను మోదాడు

కుస్తీ వస్తాదె కాని
కూర్చుంటే లేవలేడు

నటుడు నిపుణుడే గాని
దర్శకునికి శ్రమఎక్కువ

యితడు నాయకుడే గాని
వినాయకుని జయించాడు

ప్రజాస్వామ్యమిదే గాని
ప్రజలంటే ధనవంతులు

ఓటుహక్కు యిచ్చాంగాని
కొనుక్కునే కాపాతుండాలి

స్వరాజ్యం వచ్చింది గాని
సురాజ్యం యింకా పుట్టలేదు

రాజ్యాంగం ఉన్నది గాని
మా భాష్యానిదే తుదితీర్పు

అన్ని హక్కులున్నాయ్ కాని
వానిచుట్టు రక్షణచట్టం

అలీన, విధానం కాని
అమెరికాతో దోస్తీ ఎక్కువ

పొరుగుమైత్రి వాంఛేగాని
ఎదురు మదురు సంఘర్షణ

సామ్రాజ్య విరోధిన గాని
నా సరసనె దానికి విందు

వలస తత్త్వవైరిన గాని
ఆచరణకు అది బహుదూరం

నేనూ ప్రతిపక్షుడ కానీ
ప్రభుత చెవులు కొరుకుతువుంటా

నాదీ క్రాంతికపార్టే గాని
యువజమాతో లాలోచాకా

చిన్నప్పుడు మగోణ్ణె గానీ
యీగా మధ్యను…………

వాడిని అమాంతం కావిలించుకుంది తల్లి. ఆతల్లి ఆనందిస్తుందో, ఏడుస్తుందో గమనించలేకపోయేడు చిన్నోడు.

ఆరాత్రి తాళ్ళమ్మదగ్గిర అన్నం తింటూ చిన్నోడు వాళ్ళమ్మని అడిగేడు.

'అమ్మా నాగపూరు మనూరంత వుంటదా!'

తలూపింది తల్లి. మళ్ళా వాడేమీ మాటాడలేకపోయేడు.

అన్నలూ, అక్కయ్యమధ్య పడుక్కున్న చిన్నోడు నిద్ర తెచ్చుకునేందుకు చాలా ప్రయత్నించాడు. నిద్రకంటె అందోళన, ఎక్కువయ్యింది. అన్నల్నీ, అక్కనీ– ఇందర్నివదిలి, ఈవూరు వదిలి నాగపూరా!

అక్కని కావిలించుకుని వెళ్ళనుగాక వెళ్ళననుకున్నాడు.

కానీ—

ఆ ఉదయమే పరుపుల బండిలో గుమాస్తా రామనాధం పక్కన చిన్నోడు బితుక్కు బితుక్కుమంటూ కూచోక తప్పిందికాదు. బండిలో కూచున్న చిన్నోడు, ఆ తల్లికి రాజకుమారుడి లాగానే కనుపించాడు. వాడి సిరికాపోతే వాడి పేరుమీద తన చేతుల్లో రెండువందల రూపాయిలా!'

'చిన్నోడా! పెద్దోడివై కనుపించు నాయనా! అనుకుందా తల్లి. బండికదిలి పట్టణం వేపు నడవడం ప్రారంభించింది—లక్ష్మీపతిగారి మేడనిచూచి చిన్నోడు ఆశ్చర్యపోయాడు. పాపనిచూపించి– ఆ పాపని ఎత్తుకుతిప్పాలని వాళ్ళన్నఏకోలు అవందించేడు. అమాంతం పాపనెత్తుకుని వరండాలోకి వచ్చేడు.

రోడ్డుమీద ఒక గేదెనెక్కి ఎవడో కుర్రాడు వెళ్ళడం చూచేడు. గప్పున వాడికి వాళ్ళూరు జ్ఞాపకం వచ్చింది.

ఆ సాయంత్రానికల్లా, చిన్నోడి మెదడులో చేరిన పురుగు 'పారిపొమ్మని హెచ్చరించడం ప్రారంభించింది. ఆ తాకిడికి ఆగలేక, ఆ ఇల్లొదిలి నెమ్మదిగా రోడ్డుమీదకొచ్చేడు. కొంతదూరం వెనకాముందూ చూస్తూనడుస్తూ– ఆనక పరుగెత్తడం ప్రారంభించేడు. కొంత సేపటికి వాడెటువేపు ఎక్కడికి పరుగెత్తుతున్నాడో గూడా గమనించలేని స్థితికొచ్చాడు.

అయినా పరుగు ఆపలేదు.

ఆయాసంగావుంటే, ఆగి, ఇంత ఊపిరి పీల్చుకుని, తిరిగి పరుగెత్తడం మళ్ళా ఆగి, తిరిగి పరుగెత్తడంతో వాడు పూర్తిగా అలసిపోయి ఒకచోట ఆగిపోయేడు.

> **క్షమ**
>
> క్షమవల్ల క్రోధద్వేషాల దుష్పరిణామం, అనవసరమైన శారీరక మానసికాయాసం తగ్గుతాయి.
>
> —మెగిడో సందేశం

కనుచీకటి గూడా పడింది. వాడెంత దూరం పారిపోయి వచ్చిందీ పల్లెకి చేరడానికింకా ఎంతదూరం వుందీ, దారేదీ, పోనీ – లక్ష్మీపతి మేడకి పోవడాని కెటువెళ్ళాలీ ఈ వగైరాలేవీ తెలీకపోవడంతో వాడిగుండె పగిలిపోయినట్టయింది.

వాడిసొంతవూరు గుర్తుకొచ్చి ఏడుపు ముంచుకురాగా, రామాలయం అరుగుమీద కూలబడి ఏడవడం ప్రారంభించేడు.

సరిగ్గా, అప్పుడే వాడిని వెతుక్కుంటూ సైకిల్మీదవచ్చిన రామనాధానికి చిన్నోడు కనుపించేడు. కనుపించినదే తడవు సైకిలు దిగి వాడి చెవిపట్టుకున్నాడు.

చెట్టంత రాక్షసుడ్ని చూడగానే చిన్నోడు రెండుచేతులూ ఎత్తి దణ్ణాలు పెట్టేడు– కొట్టవద్దంటూ.

"నిన్ను వెతకలేక నాతాడుతెగింది కదుట్రా! ఎంత అవస్థపెట్టేవురా కొడకా!" అంటూ చిన్నోడి చెంపని ఛెళ్ళుమనిపించేడు గుమాస్తా రామనాధం.

"అమ్మా" అని గావుకేకపెట్టేడు చిన్నోడు.

ఇంకెక్కడ అమ్మ.... అమ్మ చేతులు రెండొందల్తోకట్టిపారేసేరుగదా. గుమాస్తా రామనాధం చిన్నోడ్ని యింకోదెబ్బ వేసేందుకు చెయ్యెత్తేడు. చిన్నోడు నేల కొరిగిపోతూ – ఒకటికివెళ్ళి – లాగూని తడుపుకున్నాడు. చిన్నోడిని రామనాధం మళ్ళా కొట్టలేదుగాని, గజగజా వణికిపోతూన్నవాడిని బరబరా లాక్కుపోడం మానలేదు!

* * *

"కథ అయిపోయిందా ?"

"లేదు. ఇంకావుంది."

"చిన్నోడిని నాగపూర్ తీసుకెళ్ళేరా ?"

"ఆహా...."

"ఇంతకీ ఈ కథలో నువ్వేం చెప్పదలుచుకున్నావ్ ?"

"హింస !"

"హింసా ?"

"అవున్సార్. హింసనే. నాగరికతలో బట్టకట్టి తిరుగుతున్నామనుకునే యువతికి పెళ్ళై, పాపపుట్టింది. ఆ పాప ఆ తల్లికి బరువైందని, పాపనెత్తుకు తిరిగేందుకో కూలి వెధవని ఎంచుకుని వాడిని హింసించే వైనమే ఈకథ."

"నాకీ రకమైన కథలు నచ్చవు."

"అవున్సార్! నచ్చవు. నాగరికతలో మెల్లెక్కిపోతున్నామనే తల బిరుసు తనంతో–రాతి యుగానికి వెడుతూన్న 'నిజాన్ని' మీరు వినలేరు. చూసిచూసి కొనుక్కుని వాడిని చంపుకునే సంస్కారం ఎప్పటిదిసార్ ?"

"చిన్నోడిన్ని కొనుక్కున్నారా?"

"అవును, రెండొందల రూపాయిలకొన్నారు. ఆ కారణంగానే నాగపూర్‌లో వాడికి జ్వరమొచ్చినప్పుడు, ఆ జ్వర తీవ్రతలో వాడు పలవరించిన కలలు ఆ నాగరికులు వినిపించుకోలేదు. వాడి ఆలనాపాలనా పట్టించుకోలేదు ఆ జ్వరంలో, ఆ ఒంటరితనంలో దూరాన వున్న వాళ్ళమ్మనీ, అన్నల్నీ, అక్కనీ, చింతచెట్టునీ, దండాలయ్య చెరువునీ, కరణంగారి గేదెల్నీ, దేవుడితోటనీ — అన్నింటినీ తలుసుకుని కుళ్ళికుళ్ళి ఏడ్చి-చివ'కికి ఓపికలేక ప్రాణాల్నీ విడిచిన చిన్నోడి జాతకానికి ఈ కథలో నాగరికులెవ్వరూ బాధ్యులుకారా సార్?"

"చిన్నోడు పోయేడా?"

"అవునేం? పోతేపోయేడు. అఫరాల్ చిన్నోడు. గొడ్డకాడ బుడ్డోడు. దేశానికెందుకూపనికిరానికుర్రోడు. పోతేపోయేడు — ఎవడికినష్టం? కడుపున పుట్టినపాపనెత్తుకు తిరగడానికి టైంలేక చిల్లర తిరుగుళ్ళ కాలక్షేపానికి పాప అడ్డంపడుతుందనే పొగరుబోతు సంస్కారానికి — అఫ్టరాల్ చిన్నోడు — బలై పోతే ఎవడికేం కావాలి? ఎవడేడవాలి. నిజంచెప్పండి. ఈ కథ ఏ కాలానిది? రాతియుగానిదా? మనిషిని మనిషి చంపుకుతినే కాలానిదా? ఎప్పటిది? చావే తప్పనిసరైతే — తల్లి వడిలో ప్రాణాలొదిలే చిన్నోడిభాగ్యాన్ని నాగరికత నేర్పిన ఈ నక్కలు తినేసేయి సార్! నాకే గనుక అధికారమిస్తే సార్, కన్న పాప బాధ్యతల్ని ఎవరో దాయాలకూ, ఆయాలకూ, పేద పిల్లలకూ వొదిలేసి టింగురంగామంటూ తిరిగే ఈ రంగుల తల్లుల్ని కాల్చిపారేస్తాను."

"వేడిమీద చెప్పావు కథ!"

"ఈ కథలో మిగిలిపోయిన మరో వేడి రహస్యం చెప్పేదా సార్?"

"కానివ్వు."

"శకుంతలనబడే ఆధునిక యువతి, బిడ్డ పెంపకమే బరువైన పూబోడి ఎవరనుకున్నారు?"

"ఎవరు?"

"చిన్నోడికి అక్క! కోటిగాడికి పుట్టినపిల్ల! అఫ్టరాల్ కోటయాస్ డాటర్! .... చెవులెందుకు మూసుకుంటారు? కథచెప్పి బాధపెట్టానా? ఏం చేస్తాం! నేను చెప్పకా తప్పను మీరు వినకాతప్పదు. ఈ కథ చెప్పినందుకు నేనెంత బాధపడాలి మరి! పోనీండి .... మరోతడవ మంచికథచెప్పి మిమ్మల్ని సంతోష పెడతాను. చేతులు మల్నిగిచండి!.... నన్ను నమ్మండి.... నా దగ్గిర మంచికథలూ వున్నాయి. మంచి చెడు కలిసి బతుకుతూన్న భూమ్మీద రెండు రకాలకథలూ వుంటాయి. ఇంక చేతులు తొలిగించండి ప్లీజ్...." ★


Phone : 6919 Grams : Automobile

★

BHARAT AUTO ENTERPRISES

***Sub-dealers: Fargo Trucks, Buses & Fiat Cars***
***(for Krishna & West Godavari Districts)***

WE UNDER TAKE
**LUBRICATION SERVICE**
**&**
**REPAIRS TO ALL VEHICLES**
**WHEEL ALIGNMENT - OUR SPECIALITY**

***Bunder Road Labbipet VIJAYAWADA - 2***

★